నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# కామారెడ్డి

మంగళవారం 28 నవంబర్ 2023 | TUESDAY, NOVEMBER 28, 2023 | KAMAREDDY | పేజీలు : 12 PAGES

## కేసీఆర్‌ను గెలిపిస్తే మరింత అభివృద్ధి



కామారెడ్డిలో నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో మాట్లాడుతున్న హోం మంత్రి మహమూద్ అలీ

- సీఎం పోటీ చేయడం ఇక్కడి ప్రజల అదృష్టం
- రాష్ట్ర హోంశాఖ మంత్రి మహమూద్ అలీ
- కామారెడ్డి జిల్లా కేంద్రంలో కార్నర్ మీటింగ్

-12 లో..

## బీఆర్ఎస్ హయాంలోనే ముదిరాజ్‌లకు సముచిత స్థానం

- బీసీల గురించి ఆలోచన చేయనోళ్లు.. బీసీని సీఎం చేస్తారా?
- ఎన్ని జిమ్మిక్కులు చేసినా వచ్చేది బీఆర్ఎస్సే
- శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్

-వివరాలు 12 లో..



కామారెడ్డిలో విలేకరులతో మాట్లాడుతున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాశ్ ముదిరాజ్

## బీఆర్ఎస్ ధూం ధాం

ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ దూసుకుపోతున్నది. కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాల్లో 'కారు' జోరు మీదున్నది. కామారెడ్డిలో కేసీఆర్ తరపున నాయకులు ప్రచారం చేస్తున్నారు. బాన్సువాడలో పోచారం, ఎల్లారెడ్డిలో జాజాల, జుక్కల్‌లో షిండే ఊళ్లను చుట్టేస్తున్నారు. మరోసారి ఆశీర్వదించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు.

లోపలి పేజీల్లో

## అధికారంలోకి రాగానే అసైన్డ్ భూములకు పట్టాలు



దోమకొండలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

- కాంగ్రెస్ వస్తే కరెంట్ కష్టాలు తప్పవు
- రోడ్‌షోలో ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్

2

## కాంగ్రెస్ వస్తే రైతు బతుకు ఆగమే




- హస్తం పార్టీ అడ్డగోలు ప్రకటనలు
- పొరపాటున అవకాశమిస్తే తిరోగమనమే..
- మూడు గంటల కరెంట్‌తో సాగుకు ముప్పే
- భూముల విలువ పడిపోవడం ఖాయం
- గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నం
- ఆలోచించి ఓటేస్తేనే భవిష్యత్తు భద్రం

లోపలి పేజీల్లో

కాంగ్రెస్ పార్టీ రైతులపై పగబట్టినట్టున్నది. దర్జాగా బతుకుతున్న అన్నదాతలను ఆగం జేస్తున్నది. మూడు గంటల కరెంట్, ధరణి ఎత్తివేత, 10 హెచ్‌పీ మోటర్ల వంటి వ్యాఖ్యలు హస్తం పార్టీ వైఖరిని తేటతెల్లం చేస్తున్నది. పొరపాటున కాంగ్రెస్‌కు ఓటేస్తే పదేండ్ల కిందటి దుర్భర పరిస్థితులు తలెత్తడం ఖాయంగా కనిపిస్తున్నది. కాంగ్రెస్ పాలనలో ఎకరాకు లక్ష రూపాయలు పలుకని భూములు ఇవాళ ఊహించని స్థాయికి చేరాయి. ఏ పల్లెకు వెళ్లినా, ఏ మూలకు వెళ్లినా రూ.30 లక్షల పైనే పలుకుతున్నాయి. భూముల రేట్లు పెరగడానికి సీఎం కేసీఆర్ తీసుకొచ్చిన సంస్కరణలే కారణం. సాగునీటి సౌలభ్యం పెంచడం, 24 గంటల కరెంట్, ధరణితో భూములకు రక్షణ కల్పించడంతో భూమి విలువ అమాంతం పెరిగింది. ఫలితంగా రైతాంగం భరోసాతో బతుకుతున్నది. పొరపాటున కాంగ్రెస్‌కు అవకాశమిస్తే రైతు బతుకు మళ్లీ ఆగమవుతుంది. కరెంట్ కోతలు మొదలవుతాయి. ధరణి ఎత్తేస్తే రైతుల భూములకు రక్షణ లేకుండా పోతుంది. వాటి విలువ అమాంతం పడిపోతుంది. వలసలు మొదలై గ్రామీణ ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమవడం ఖాయం. ఆలోచించకుండా ఓటేస్తే పదేండ్లకు ముందున్న పరిస్థితులు తలెత్తుతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మన తలరాతను మార్చే ఓటును అభివృద్ధి చేసే వారికే వేయాలని సూచిస్తున్నారు. – కమ్మర్‌పల్లి, నవంబర్ 27